


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooksvizag2019@gmail.com

ఫోన్ : 0891-2844000

September 10 - 16, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 83 | పేజీలు : 6

చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచేవి పుస్తకాలు. మనిషి అభివృద్ధి క్రమంలో అధిగ మిస్తున్న మైలురాళ్లను తనలో నిక్షిప్తం చేసుకొని భవితరాలకు విలువైన సమాచారాన్ని అందించడంలో వీటిది వెలకట్టలేని పాత్ర. అయితే ప్రస్తుత ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా పుస్తక విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో సమూల మార్పు అనివార్యమయ్యింది. దీన్ని ముందుగానే గ్రహించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ దిశగా చారిత్రక ముందడుగు వేసింది. దేశంలోని ఏ విశ్వవిద్యాలయం చేపట్టని విధంగా ఏయూ గ్రంథాలయ డిజిటలైజేషన్‌కు శ్రీకారం చుట్టింది. డాక్టర్ వీఎస్ కృష్ణ గ్రంథాలయంలోని అపార పుస్తక సంపదను డిజిటలైజ్ చేసి అంతర్జాలంలో అందుబాటులోకి తెచ్చింది. ప్రాచీన తాళపత్ర గ్రంథాలను సైతం ప్రత్యేక ప్రాసెసింగ్ ద్వారా డిజిటలైజ్ చేసి ప్రత్యేక క్లౌడ్ సర్వర్‌లో పొందుపరిచింది. ఇలా పుస్తక విజ్ఞానాన్ని భవిష్యత్ తరాలకు అందించడంలో సాంకేతికతను మేళవిస్తూ దేశంలో ఇతర యూనివర్సిటీలకు ఆదర్శంగా నిలిచింది. ఈ నేపథ్యంలో డాక్టర్ వీఎస్ కృష్ణ సెంట్రల్ లైబ్రరీలోని డిజిటల్ సేవలపై 'ఏయూ లుక్స్' ప్రత్యేక కథనం...




బురిడి శ్రీకాంత్, మొలక శంకర్
ఏయూ జర్నలిజం విభాగ సీనియర్ విద్యార్థులు

# డిజిటల్ విజ్ఞాన వారిధి..
# వీఎస్ కృష్ణ లైబ్రరీ






- పూర్తిస్థాయి డిజిటల్ సేవల్లో ఆంధ్రవిశ్వవిద్యాలయం 'డాక్టర్ వీఎస్ కృష్ణ సెంట్రల్ లైబ్రరీ'
- దేశంలో మొట్టమొదటిగా లైబ్రరీ పుస్తక సంపదను డిజిటలైజ్ చేసిన వర్సిటీ ఏయూ చరిత్ర
- ఇప్పటికే ప్రత్యేక క్లౌడ్ సర్వర్ ద్వారా వర్సిటీ ప్రాచీన తాళపత్ర విజ్ఞానం అందుబాటులోకి
- ప్రాచీన తాళపత్ర, పుస్తక విజ్ఞానాన్ని భవిష్యత్ ఆధునిక తరాలకు అందించడమే లక్ష్యం
- వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి వెల్లడి ◆అపార విజ్ఞానాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచన

వివరాలు 2,3లో

## ఏయూ పాలక మండలి నియామకం

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం నూతన పాలక మండలిని రాష్ట్ర ఉన్న విద్యాశాఖ ఇటీవల ప్రకటించింది. దీనికి సంబంధించిన జీవోను ఇటీవల విడుదల చేసింది. ఇందులో భాగంగా వాతావరణ, సముద్ర అధ్యయన శాస్త్ర విభాగాధిపతి ఆచార్య పి.సునీత, ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.శశిభూషణరావు, ఏయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆచార్యులు కె.దుర్గారాణి, ఎంఆర్ ప్రభుత్వ సంస్కృత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అనిల్కుమార్, వీఎస్ కృష్ణా డిగ్రీ కళాశాల జువాలజీ లెక్చరర్ డాక్టర్ పి.జయ, వివిధ రంగాల నిపుణులు డాక్టర్ ఆర్.రేఖ, డాక్టర్ సాంబిరెడ్డి, దాసరి సత్యానందం షేక్ సైదూన్ మసూమ బేగం పాలక మండలి సభ్యులుగా నియమితులయ్యారు. వీరు పాలక మండలి సభ్యులుగా ఏయూ మూడేళ్ల పాటు కొనసాగనున్నారు. వర్సిటీ అభివృద్ధి, విధానపరమైన నిర్ణయాల్లో భాగస్వాములు కానున్నారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డితో పాటు రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ఉన్నతాధికారులు వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఈసీ సభ్యుడిగా ఎంపికైన ఏయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శశిభూషన్‌రావును వర్సిటీ ఆచార్యులు విజయమోహన్, షారోన్‌రాజు, వెంకటరావు తదితరులు అభినందించారు.



## ఏయూ వీఎస్ కృష్ణ గ్రంథాలయానికి ఐఎస్ఓ గుర్తింపు

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టర్ వీఎస్ కృష్ణ గ్రంథాలయం ఐఎస్ఓ 9001 - 2015 సర్టిఫికెట్ సాధించింది. ఈ మేరకు హెచ్ ఎం ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ అధికారిక ఉత్తర్వులను వెలువరించింది. ఈ ఉత్తర్వ్యాలను ఆ సంస్థ ఎండీ ఆలపాటి శివయ్య ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమతకు ఇటీవల అందజేశారు. లైబ్రరీకి ఐఎస్ఓ గుర్తింపు రావడంపై వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ మేనేజ్‌మెంట్ ఆడిటర్ డాక్టర్ జి.శ్రీనివాసరావు, ఏయూ చీఫ్ లైబ్రేరియన్ ఆచార్య పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# డిజిటల్ విజ్ఞాన వారధి..
# వీఎస్ కృష్ణ లైబ్రరీ

## చారిత్రాత్మక ముందడుగు



గ్రంథాలయ విజ్ఞానాన్ని వినియోగించుకుంటున్న విద్యార్థులు

లైబ్రరీ పుస్తక సంపద, తాళపత్ర గ్రంథాల డిజిటలైజేషన్ దిశగా ఆంధ్ర విశ్వవిద్యాలయం చారిత్రాత్మక ముందడుగు వేసింది. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి విజన్ లో భాగంగా ఈ నిర్ణయం కార్యరూపం దాల్చింది. గ్రంథాలయంలోని అపారమైన పుస్తక విజ్ఞానం దశాబ్దాలుగా మరుగునపడింది. దీంతో చారిత్రక సంపదను వెలికితీసి భావితరాలకు అందించాలనే సంకల్పంతో వీసీ ముందడు వేశారు. అనేక సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ లైబ్రరీ అధికారులను, యంత్రాంగాన్ని మూడేళ్ల పాటు పరుగులు పెట్టించారు. దీంతో దశాబ్దాల ఈ కలను సాకారం చేశారు. ఇంతేకాకుండా తాళపత్ర గ్రంథాల విశిష్టతను గుర్తించడంలోను, డిజిటలైజేషన్ చేయించడంలోను దేశంలోని ఇతర విశ్వావిద్యాలయాల కంటే ముందుచూపుతో వ్యవహారించారు. ప్రస్తుతం ప్రత్యేక క్లౌడ్ సర్వర్ ద్వారా ఈ డిజిటలైజేషన్ చేసిన తాళపత్ర గ్రంథాల విజ్ఞానాన్ని ప్రపంచవ్యాప్తంగా వర్సిటీ అందుబాటులో ఉంచింది. దీంతో పాటు వర్సిటీ లైబ్రరీలోని ఐదు లక్షల అపార పుస్తక సంపదను అంతర్జాలం ద్వారా వర్సిటీ విద్యార్థులు వినియోగించుకుంటున్నారు.

## డిజిటలైజేషన్ జరిగింది ఇలా...

వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆదేశాలతో లైబ్రరీ డిజిటలైజేషన్ ప్రక్రియ ప్రారంభమయ్యింది. విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వర్సిటీ వీసీ సూచనల మేరకు ఈ ప్రక్రియను లైబ్రరీ యంత్రాంగం చేపట్టింది. ఇందులో భాగంగా ఏయూ కేంద్ర గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను డిజిటలైజేషన్ చేసే ప్రక్రియను బెంగళూరుకు చెందిన ఇన్‌ఫర్‌మేటిక్స్ లిమిటెడ్ అనే కార్పొరేట్ సంస్థకు అప్పగించారు. దీంతో గ్రంథాలయములో ఉన్న అన్ని పుస్తకాలను డిజిటల్ చేసి పీడీఎఫ్ ఫార్మేట్ లో ఏయూ లైబ్రరీ వెబ్ సైట్‌లో పొందుపరచడం జరిగింది. ఇందుకుగాను పుస్తకముల డేటా స్టోర్ చేయడానికి ప్రత్యేక క్లౌడ్ సర్వర్‌ను డాక్టర్ వీఎస్ కృష్ణ సెంట్రల్ లైబ్రరీ యంత్రాంగం దాదాపు రూ.5 లక్షలతో కొనుగోలు చేసింది. ఈ ప్రత్యేక సర్వర్ ద్వారా ఈ- జర్నల్స్, ఈ-బుక్ రెపోసిటరీ, ఈ-థిసెస్, డెల్ నెట్, డిజిటల్ లైబ్రరీ, ఈ లెర్నింగ్ వంటి ఫ్యుటర్స్ ద్వారా ఈ డిజిటల్ సేవలు అందుబాటులో ఉన్నాయి. ఈ సర్వర్ ద్వారా ఆయా సేవలను వర్సిటీ విద్యార్థులు రిమోట్ యాక్సస్ ద్వారా వినియోగించు కొని సదుపాయం లైబ్రరీ కల్పించింది. ఈ సదుపాయాల కోసం ప్రత్యేక కంప్యూటర్ సెంటర్ బాటులో ఉంచింది. అయితే డిజిటలైజేషన్ ప్రక్రియ ద్వారా యూనివర్సిటీ విద్యార్థులు గ్రంథాలయానికి వెళ్ళకుడా రిమోట్ యాక్సాస్ ద్వారా ఈ విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవచ్చు.




## ఇదీ వర్సిటీ లైబ్రరీ చరిత్ర..



వర్సిటీ వీఎస్ కృష్ణ గంథాలయంలోని ఆపార పుస్తక సంపద

1927లో వీఎస్ కృష్ణ గ్రంథా లయం ఆవిర్భవించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆవిర్భవించిన ఏడాది కాల వ్యవధిలోనే వర్సిటీ సెంట్రల్ లైబ్రరీ ఆవిర్భవించింది. అనంతరం వర్సిటీ వీసీగా సేవలు అందించిన ఆచార్య వి ఎస్ కృష్ణ గౌరవార్థం ఈ గ్రంథాలయానికి వి ఎస్ కృష్ణ సెంట్రల్ లైబ్రరీగా నామకరణం చేశారు. ఈ గ్రంథాలయ సంపద ఆంగ్లేయుడి పుస్తక దానంతో ప్రారంభమైంది. డాక్టర్ జోబెట్ 1927లో పార్ల మెంట్ చరిత్ర (1066-1625) పుస్తకాన్ని బహూకరించారు. అనంతరం వర్సిటీకి వీసీగా సేవ లందించిన ఆచార్య కోనేరు రామకృష్ణారావు అందించిన ఫిలాసఫీ పుస్తక దానంతో 1961లో లైబ్రరీ పుస్తక సంపద లక్షకు చేరింది.1972లో స్వామిరంగనాథన్ అందించిన పుస్తకంతో 2 లక్షలకు, 1981లో శ్రీవాస్తవ బలరాం అందించిన పుస్తకంతో 3 లక్షలకు, 1996లో వర్సిటీ మాజీ వీసీ మద్ది గోపాల కృష్ణరెడ్డి అందించిన పుస్తకంతో 4 లక్షలకు , వీసీ ఆచార్య జీఎస్ఎన్ రాజు అందించిన పుస్తకంతో 5 లక్షలకు గ్రంథాలయ పుస్తక సంపద పెరిగింది. ప్రస్తుతం వి ఎస్ కృష్ణ లైబ్రరీలో 5.41 లక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వీటిని వర్సిటీ ప్రస్తుతం డిజిటలైజేషన్ చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచింది.

## చారిత్రక పుస్తక సంపద..

వీఎస్ కృష్ణ గ్రంథాలయంలో ఉన్న ముఖ్యమైన గ్రంథాల్లో కొన్ని....

- ప్రాచీన కాలంలో చేతి రాతలతో రాసిన ప్రముఖ గ్రంథాలు
- భారతీయ ప్రాచీన వారసత్వంతోపాటు రామాయణం, జోతిష్యం, వ్యాయామం, వైద్యం, నాట్యం వంటి శాస్త్రాలతో కూడిన తాళపత్ర గ్రంథాలు
- భారత రాజ్యాంగం అమలు సమయంలో ముద్రించిన ఆరు ఓరిజినల్ గ్రంథాల్లో ఒకటి
- భారత రెండో రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ, సీఆర్ రెడ్డి, వీఎస్ కృష్ణ వంటి మహానీయులు రాసిన పుస్తకాలు
- యోగాకు సంబంధించిన 800 ప్రాచీన గ్రంథాలు
- 1926 వర్సిటీ ప్రారంభంలో పిఠాపురం రాజులు, విజయ నగరం రాజులు అందించిన ప్రాచీన పుస్తకాలు, గ్రంథాలు
- 1677 నాటి అతిపెద్ద ప్రాచీన అట్లాస్, ప్రపంచ చరిత్ర
- రవీంద్రనాథ్ ఠాగూర్ రాసిన విలువైన పుస్తకాలు, చిత్రాలు
- అబ్దుల్ కలాం రాసిన ఆయని సంతకంతో కూడిన 'ఇండియా 2020' పుస్తకం
- పలు పక్షులు, సముద్ర సంపద, చెట్లు, ఔషధ మొక్కల ప్రాముఖ్యతను నిక్షిప్తం చేసుకున్న పుస్తకాలు




గ్రంథాలయంలోని భారత రాజ్యాంగం ఓరిజనల్ కాపీ



విద్యార్థులతో కలిసి గ్రంథాలయ విశిష్ట పుస్తక విజ్ఞానాన్ని వీక్షిస్తున్న వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి

# ఈ-జర్నల్స్‌కు విస్తృత ఆదరణ..



వీఎస్ కృష్ణ లైబ్రరీలో ఈ- జర్నల్స్‌కు ప్రత్యేక ఆదరణ లభిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులో ఉన్న ప్రసిద్ధ ఈ జర్నల్స్ వర్సిటీ విద్యార్థులు, పరిశోధకుల రీసెర్చ్‌కు అనుగుణంగా ఈ జర్నల్స్ అందుబాటులో ఉంచుతున్నట్లు లైబ్రరీ ఉద్యోగి డాక్టర్ సంజీవరావు వెల్లడించారు. గ్రంథాలయంలో ప్రత్యేక సెక్షన్ ద్వారా ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రపంచ స్థాయిలోఈ-జర్నల్స్ సైట్స్‌కి విద్యార్థులుకు రిమోట్ యాక్సెస్ కల్పిస్తున్నారు. జె-గేట్, జె-స్టోర్, ఐఈఈఈ, ఎక్స్‌ప్లోర్, వెబ్ ఆఫ్ సైన్స్, జే-గేట్ ప్లస్ వంటి పోర్టల్స్ ద్వారా జర్నల్స్‌ను అందుబాటులో ఉంచుతున్నారు. వర్సిటీ సర్వర్‌లో 31 ఈ పోర్టల్స్ విద్యార్థులకు సేవలు అందిస్తున్నాయి. ప్రపంచ స్థాయిలో ఉన్నటువంటి జర్నల్స్ ను విద్యార్థులకు చదువుకునే సౌకర్యాలను కల్పిస్తున్నారు. గ్రంథాలయంలోని ఈ ప్రత్యేక సెక్షన్ ద్వారా విదేశీ విద్యార్థులు ఈ- జర్నల్స్ సేవలను అత్యధికంగా వినియోగించుకుంటున్నారు. డాక్టర్ సంజీవరావు విదేశీ, దేశీయ విద్యార్థులకు బ్రౌసింగ్‌పై అవగాహన కల్పిస్తున్నారు. జర్నల్ వినియోగం, ఎలాంటి రీసెర్చ్‌కు ఎలాంటి జర్నల్ జర్నల్స్ నుంచి సమాచారం పొందాలనే అంశంపై పరిశోధకులకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో పాటు విద్యార్థులకు కావాల్సిన వివిధ అంశాల్లో, సబ్జెక్టుల సమాచారం అందిస్తున్నారు. ఇందుకు ఈ- సోద్‌సింద్ పోర్టల్ ద్వారా సబ్జెక్టు వైజ్ జర్నల్స్ (96)ను అందుబాటులో ఉంచారు. ఓపెన్ యాక్సస్ జర్నల్ సేవలు కూడా వీఎస్ కృష్ణ గ్రంథాలయం విద్యార్థులకు అందుబాటులో ఉంచింది. ఇందులో 22 రకాల జర్నల్స్ ఉన్నాయి. వీటిని గ్రంథాలయం ప్రత్యేకంగా సబ్‌స్క్రైబ్ చేసుకొని విద్యార్థులకు సేవలు అందిస్తోంది. వీటిని కూడా రిమోట్ యాక్సస్ ద్వారా విద్యార్థులు వినియోగించుకోవచ్చు. దీంతో ఈ సెంటర్ ద్వారా 125 జర్నల్స్ అందుబాటులో ఉన్నాయి. వీటిలో నేషనల్ జర్నల్స్ 70 కాగా ఇంటర్నేషనల్ జర్నల్స్ 55 ఉన్నాయి. సోద్‌గంగాలో పోర్టల్ లో వీఎస్ కృష్ణ లైబ్రరీ వర్సిటీ పరిశోధక విద్యార్థుల థీసెస్‌లను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేస్తోంది. ప్రస్తుతం ఈ పోర్టల్‌లో ఆంధ్రవిశ్వవిద్యాలయానికి చెందిన 9,283 థీసెస్ అందుబాటులో ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పరిశోధక విద్యార్థులకు విజ్ఞానం బదలాయింపు కోసం వీటిని అందుబాటులో ఉంచుతున్నారు. దేశం వ్యాప్తంగా ఎక్కువ థీసెస్‌లను సోద్‌గంగా పోర్టల్‌లో అప్లోడ్ చేస్తున్న వర్సిటీల్లో ఆంధ్రవిశ్వవిద్యాలయం టాప్-8లో నిలిచింది. వర్సిటీలో రీసెర్చ్ ప్రక్రియ సరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో ఇతర వర్సిటీలకు దీటుగా రోజు రోజుకు ఏయూ ఈ సంఖ్యను మెరుగు పరచుకుంటోంది..



విద్యార్థులకు ఈ-జర్నల్స్ సేవలను వివరిస్తున్న గ్రంథాలయ ఉద్యోగి సంజీవరావు



విద్యార్థులకు ఉపయుక్తంగా సేవలు అందిస్తున్న గ్రంథాలయ ఉద్యోగులు

## వీసీ ఆదేశాలతో ముందడుగు..

వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆదేశాలతో లైబ్రరీ డిజిటలైజేషన్ ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. సాంకేతికత రోజు రోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా లైబ్రరీలోని పుస్తక విజ్ఞానాన్ని వారికి అందించాలనే లక్ష్యంతో వీసీ పలు నిర్ణయాలు తీసుకోవాడం జరిగింది. ఇందుకు అనుగుణంగా వర్సిటీ గ్రంథాలయంలోని పుస్తకాల డిజిటలైజేషన్‌తో పాటు ప్రాచీన తాళపత్ర గ్రంథాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తిచేశాం. డిజిటలైజేషన్ ప్రక్రియ కోసం ఉద్యోగులు పెద్ద ఎత్తున శ్రమించడం జరిగింది. దీంతో పాటు ఉద్యోగలంతా బాధ్యతయుతమైన సేవలకు విద్యార్థులకు అందిస్తున్నారు. దీంతో పాటు లైబ్రరీ ఆధునీకరణ పనులు సైతం ప్రస్తుతం సరవేగవంతంగా జరుగుతున్నాయి. విద్యార్థులు అందరూ కూడా లైబ్రరీ అందిస్తున్న ఆధునిక సేవలను వినియోగించుకోవాలని కోరుతున్నాం.



**- ఆచార్య పి.వెంకటేశ్వర్లు,**
ఏయూ చీఫ్ లైబ్రేరియన్



డిజిటలైజ్డ్ తాళపత్ర గ్రంథాలను క్లౌడ్ సర్వర్‌లోకి విడుదల చేస్తున్న మాజీ గవర్నర్

## ప్రత్యేక క్లౌడ్‌లో డిజిటలైజ్డ్ తాళపత్ర సంపద



ప్రాచీన విజ్ఞానంలో భాగమైన తాళపత్రాలు, శాశనాలలు డిజిటలైజేషన్‌కు ఆంధ్ర విశ్వ విద్యాలయం కార్యరూపం ఇచ్చింది. రెండేళ్ల కిందటే, ఏయూలో నిక్షిప్తమైన చారిత్రక తాళపత్ర గ్రంథాలను డిజిటలీకరణ చేపట్టి పూర్తిచేసింది. ఈ చారిత్రక సంపదను క్లౌడ్ సర్వర్ ద్వారా అందుబాటులోకి తెచ్చింది. విలువైన ఈ చారిత్రక సంపదను పరిశోధకులు, విద్యార్థులు వినియోగించుకునేందుకు అవకాశం కల్పించింది. ఈ ప్రాచీన గ్రంథాల్లో ఎంతో విలువైన సమాచారం దాగివుందన్న నేపథ్యంలో వాటిన భవిష్యత్ తరాలకు అందించాలనే లక్ష్యంతో వర్సిటీ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. వీటి ఆవిష్కరణ కార్యక్రమాన్ని వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి అధ్యక్షతన గత జనవరిలో జరిగిన కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర మాజీ గవర్నర్ భిశ్వభూషన్ హరిచందన్ ఆవిష్కరించారు.

**ఇదీ చారిత్రక ప్రాధాన్యం ;**

ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని డాక్టర్ వీఎస్ కృష్ణ గ్రంథాలయంలో 120 నుంచి 150 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన 2.62 లక్షల పురాతన తాళపత్ర గ్రంథాలు ఉన్నాయి. వీటిని 1100 మంది రైటర్స్ వర్సిటీకి అందజేసినట్లు వర్సిటీ రికార్డులు వెల్లడిస్తున్నాయి. అయితే వీటి సంరక్షణపై అంతగా దృష్టిసారించకపోవడంతో దశాబ్ధాలుగా ఇవి మరుగున పడ్డాయి. దాదాపు 15 వేల వరకు తాళపత్ర గ్రంథాలు నిర్వీర్యమయ్యాయి. దీంతో వీటి చారిత్ర ప్రాధాన్యతను గుర్తించిన ప్రస్తుత వర్సిటీ యంత్రాంగం వీటిని డిజిటలైజ్ చెయ్యాలని నిర్ణయించింది. వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి సంకల్పంతో పట్టాలెక్కిన ఈ నిర్ణయం ఎట్టకేలకు కార్యరూపం దాల్చింది. తెలుగు, సంస్కృతం, తమిళం, మళయాళం, కన్నడం, బెంగాలీ, ఒరియా, పాలీ భాషల్లో ఉన్న 2.50 లక్షల తాళపత్రాలను గ్రంథాలను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేసింది. రెండేళ్ల కృషి ద్వారా చారిత్రాత్మకమైన ఈ విజ్ఞానాన్ని పరిశోధకులు, ఔత్సా హికులకు క్లౌడ్ సర్వర్ ఆవిష్కరణ ద్వారా మాజీ గవర్నర్ అందుబాటులోకి తెచ్చారు.



# ఘనంగా హిందీ దివాస్




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఇటీవల హిందీ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. హిందీ విభాగ సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసింహారావు పాల్గొని భాష ఆవశ్యకతను వివరించారు. దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా హిందీ భాష ప్రభావం ఉంటుందన్నారు. తెలుగు ఇంగ్లీష్‌తో పాటు హింధీ భాషా పరిజ్ఞానంపై యువత పట్టుసాధించాలన్నారు. విభాగ ఆచార్యుడు ఎన్.సత్యనారాయణ మాట్లాడుతూ హిందీ దివాస్ ప్రాముఖ్యతను, విభిన్న రాష్ట్రాల్లో పనిచేసే వారికి హిందీ భాష అవసరాన్ని వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ నరసింహారావును హింధీ విభాగ ఆచార్యులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పరిశోధకులు పాల్గొని హింధీ భాషా పరిజ్ఞానంపై అవగాహన పెంచుకున్నారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాబేళాకు విశేష స్పందన లభించినట్లు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో కె.దొరబాబు తెలిపారు. ఇంటర్వ్యూలకు హాజరైన వారిలో 68 మంది తొలిదశలో ఎంపియ్యారని పేర్కొన్నారు. మౌఖిక ఇంటర్వ్యూలు జరిపి తుది ఫలితాలు త్వరలో విడుదల చేస్తామని వెల్లడించింది కేంద్రం నుంచి నిరంతరం జాబ్ మేళాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# వ్యక్తిత్వ వికాసంపై అవగాహన




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు మాధ్యమం పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం– కెరియర్ గైడెన్స్‌పై ఇటీవల అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉన్నత విద్యా అవకాశాలు, వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దుకునే మార్గాలపై నిపుణులు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.సలోమి, యువజన సర్వీసుల శాఖ అసిస్టెంట్ మేనేజర్ బి.ఎస్.ప్రకాశరావు, సూపరింటెండెంట్ ఎం.కె.సన్యాసిరావు, సీనియర్ అసిస్టెంట్ ఎస్.వెంకటేష్ పాల్గొన్నారు.

# యానిమల్ హౌస్ ఏర్పాటుకు ఎంఓయూ

**ఏయూతో రొడెంటా బయోసర్వి సంస్థ ఎంఓయూ**
**పరిశోధకులకు ఉపయుక్తమన్న వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి**




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం లో శాస్త్రీయ పరిశోధనలకు ఉపయుక్తంగా యానిమల్ హౌస్ సెంటర్ ఏర్పాటు కానుంది. దీనికి సంబంధించి ఏయూతో హైదరాబాద్‌కి చెందిన రొడెంటా బయోసర్వి సంస్థ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అవగాహన ఒప్పందంపై ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, రొడెంట బయోసర్వి సంస్థ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ కె.ఆనంద్ కుమార్‌లు సంతకాలు చేశారు. విశ్వవిద్యాలయంలో ఫార్మశీ, బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, జువాలజీతో పాటు జీవశాస్త్ర కోర్సులను అభ్యశించే పీజీ, పిహెచ్‌డి విద్యార్థులకు ఉపయుక్తంగా ఈ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఏయూలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎలిమెంట్ భవనానికి అనుసంధానంగా దీనిని ఏర్పాటు చేయనున్నారు. నెల రోజుల్లో ఈ సెంటర్ పూర్తిస్థాయిలో సేవలు ప్రారంభించనుంది. ఈ కార్యక్రమంలో ఏయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్రప్రసాద్, డీన్ ఆచార్య కె.బసవయ్య, ఆచార్య ఈశ్వర కుమార్, గిరిజా శంకర్, శైలజ, మురళీకృష్ణ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాల యాలలో ఇటువంటి సెంటర్ ఉండటం చాలా అరుదైన విషయమన్నారు. రెండు దశల్లో దీనిని విస్తరించనున్నట్లు తెలిపారు. ఏయూ విద్యార్థులకు, పరిశోధకులకు ఉపయుక్తంగా నిలపడంతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించడమే లక్ష్యంగా దీనిని తీర్చిదిద్దాలని సూచించారు. దీనికి ఏయూ సంపూర్ణ సహకారం, భాగస్వామ్యం అందిస్తుంద న్నారు. రొడెంటా సిఎస్ఓ డాక్టర్ కె.ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక నైపుణ్యమే నూతన అవకాశాలకు వారధి




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** సాంకేతికతే నైపుణ్యమే నూతన అవకాశాకలు వారధి అని ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాద్ రెడ్డి అన్నారు. ఇంజనీర్స్ డే ని పురస్కరించుకొని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో వైవిఎస్ మూర్తి ఆడిటోరియంలో నిర్వహించిన యాక్సిస్ 2కె 23 సింపోజియం ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విస్తృతమైన అవకాశాలు ఉన్నాయన్నారు. వీటిని అందుకోవాల్సిన బాధ్యత నేటితరం యువతపై ఉందన్నారు. సాంకేతికత రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయన్న ఆయన సమాజ సమస్యలకు పరిష్కారం చూపేలా ఇంజినీర్లు ఆలోచనలు ఉండాలన్నారు. భవిష్యత్తును ప్రభావితం చేసే విధంగా నేటి తరం పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో ప్రతి అంశం ఇంజనీరింగ్ తో ముడిపడి ఉందనే వాస్తవాన్ని యువత గమనించాలనిన్నారు. భవిష్యత్తుకు అవసరమైన ప్రణాళిక, సన్నద్ధత చేసుకోవాలని దిశా నిర్దేశం చేశారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వంటి వ్యక్తులుగా ప్రతి విద్యార్థి తయారు కావాలన్నారు. నవ్య ఆలోచనలతో వచ్చే యువతకు అవసరమైన అవకాశాలను, మార్గదర్శకాన్ని కల్పించడానికి ఏయూ ఎల్లవేళలా సిద్ధంగా ఉంటుందన్నారు. ఏయూ లో ప్రస్తుతం ఉన్న 260కు పైగా భవనాల నిర్వహణ, పర్యవేక్షణ బాధ్యతలను ఏయూకి చెందిన సివిల్ ఇంజనీరింగ్, ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అప్పగించే విధంగా ఒక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ముగ్గురు విద్యార్థులకి ఒక భవనం కేటాయించి భవనానికి అవసరమైన మరమ్మత్తులు, అభివృద్ధికి సంబంధించిన అంశాలపై వారి సూచనలను స్వీకరించి కాలానగుణంగా భవనాలను పటిష్టంగా చేయడం జరుగుతుందన్నారు. ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి కుమార్ రాజా ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ కె.కుమార్ రాజా మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలలో ఏయూ గణనీయమైన అభివృద్ధిని సాధించిందన్నారు. నైపుణ్యంతో పాటు కష్టపడే తత్వం, నైతిక విలువలను యువత అలవరచుకోవలన్నారు. మహాభారతం, రామాయణ కాలం నుంచి నిర్మాణాలకు భారతదేశంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి. శశిభూషణరావు కన్వీనర్ ఆచార్య సి .ఎన్. వి. సత్యనారాయణరెడ్డి, స్టూడెంట్ కోఆర్డినేటర్ పి సాత్విక తదితరులు ప్రసంగించారు. అనంతరం డాక్టర్ కుమార్ రాజా, పి.విష్ణుకుమార్‌రాజులు సహకారంతో సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో నూతనంగా తీర్చిదిద్దిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సమావేశ మందిరాన్ని ప్రారంభించారు.

# నా వ్యాఖ్యలను వక్రీకరించారు

**ఆంధ్ర విశ్వవిద్యాలయం నాకు కన్న తల్లిలాంటిది**
**పీహెచ్ సీట్ల వివాదంపై ఆచార్య సత్యనారాయణ వివరణ**

**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం లో పీహెచ్‌లు అమ్ముకున్నారని తాను ఎప్పుడూ అనలేదని ఏయూ హిందీ విభాగం ఆచార్యుడు ఎన్.సత్యనారాయణ అన్నారు. కొన్ని పత్రికలు మీడియా ఛానళ్లు తన వ్యాఖ్యలను వక్రీకరించాయని పేర్కొన్నారు. విభాగంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడా రు. ఇటీవల మీడియా అడిగిన ఓ ప్రశ్నకు సమాధానంగా ఏయూ లో పీహెచ్‌లు అమ్ముకున్నా రని పలువురు కరపత్రాలు వేసి ప్రచారం చేస్తున్నారని, వీటిపై విచారణ జరపాలని దాన్ని చెప్పానన్నారు. దీనిని కొందరు వక్రీకరిస్తూ ఏయూలో పీహెచ్‌లు అమ్ముకుంటున్నా రని నేను అన్నట్లు ప్రచారం చేశారన్నారు. దీన్ని పూర్తిస్థాయిలో ఖండిస్తున్నట్లు తెలిపారు. విద్య నందించి, ఉపాధిని కల్పించి, నేడు నా ఉన్నతికి కారణమైన ఆంధ్ర విశ్వవిద్యాలయం తనకు మాతృమూర్తితో సమానమన్నారు. తనపై గతంలో వచ్చిన లైంగిక ఆరోపణలు అవాస్తవమ న్నారు. పీహెచ్ థీసిస్కు సంబంధించిన చిన్న వివా కొందరు పక్కదారి పట్టించారన్నారు. ఏయూ ప్రతిష్టకు భంగం వాటిల్లడం తనకు ఎంతమాత్రం ఇష్టం లేదని, తాను ఎల్లప్పుడూ ఏయూకు రుణపడి ఉం టానన్నారు. వర్సిటీ ఉన్నతాధికారులు తనకు సంపూర్ణ సహాయ సహకారాలు అందించారన్నారు. తనకు విభాగాధిపతి, సీడీసీ డీన్, శానిటేషన్–బ్యూటిఫికేషన్, సెక్యూరిటీ డీన్ వంటి పదవులను సైతం అందించి ప్రోత్సహించారని గుర్తు చేశారు. ఇటీవల చోటు చేసుకున్న కొన్ని సంఘటనలు తనకు తీవ్ర మనోవేదన కలిగించాయన్నారు. వీటితో తాను కొంత మానసిక, శారీరక అనారోగ్యానికి గురయ్యానని.. వార్తలు ప్రచురించే సమయంలో మీడియా వాస్తవాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా, ఆవిష్కర్త లుగా ఎదగాల్సిన అవసరం ఉందని ఏయూ రెక్టార్ ఆచార్య కె. సమత అన్నారు. ఏయూ టీఎల్ఎన్ సమావేశ మందిరంలో రెండు రోజుల పాటు నిర్వహించిన విశాఖ లైఫ్ సైన్సెస్-ఎంటర్ప్రెన్యూర్షిప్-2023 కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రెక్టార్ మాట్లాడుతూ జీవశాస్త్ర రంగా లలో నూతన అవకాశాలు విస్తృతం అవుతున్నాయన్నారు. ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మాట్లాడుతూ ఆలోచనలతో పనిచేసే యువతకు అవసరమైన సహకారం అందించే దిశగా ఏయూలో స్టార్టప్ ఇంకుబేషన్ వ్యవస్థలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఐపీఆర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.పురుషోత్తం, సీసీటీబీ ఇనెమ్ డాక్టర్ కె. ఆనంది, టీకా బ్స్-ఈ వ్యవస్థాపకుడు డాక్టర్ రవికిరణ్ ఎస్.యేడిది, లైఫ్ సైన్స్ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ వారం డాక్టరేట్లు

### బొల్లా సుబ్రహ్మణ్యంకు డాక్టరేట్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వవిద్యాలయం పరిశోధక విద్యార్థి బొల్లా సుబ్రహ్మణ్యం డాక్టరేట్ లభించింది. ఏయూ ఇంజినీరింగ్ మ్యాథమెటిక్స్ విభాగంలో అప్లైడ్ మ్యాథమెటిక్స్‌లో 'ఫజ్జీ ఐడియల్స్ మరియు సెమిలాక్టికోస్ ఫిల్టర్' అనే అంశంపై చేసిన పరిశోధనలకుగాను ఆంధ్ర విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్‌ను ప్రధానం చేసింది. ఇటీవల ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి చేతుల మీదగా సుబ్రహ్మణ్యం వీసీ కార్యాలయంలో ఈ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఆచార్య శాంతి సుందర్‌రాజు పర్యవేక్షణలో సుబ్రహ్మణ్యం పరిశోధనలు సాగాయి. ఈ సందర్భంగా వర్సిటీ ఉన్నతాధికారులు, పలువురు వర్సిటీ ఆచార్యులు, పరిశోధకులు సుబ్రహ్మణ్యం కు అభినందనలు తెలియజేశారు.

# ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్ర విశ్వ విద్యాలయంలో ఇంజినీర్స్ డే వేడుక లను ఘనంగా నిర్వహించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి.ప్రసాద్ రెడ్డి ఏయూ ఇంజనీర్స్ కార్యాలయం ఆవరణంలో ఉన్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహా నికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమన్నారు. భారతీయ సాంకేతిక విద్య విధానం ఎంతో పటిష్టమైనదని దీని ఫలితంగా ప్రపంచ వ్యాప్తంగా భారతీయ విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు దశాబ్దాలుగా లభిస్తున్నాయని చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రభావవంతమైన సంస్థ లకు భారతీయులు సీఈఓ లుగా సేవలు అందించడం దేశానికే గర్వకారణం అని అన్నారు. దేశంలోని ప్రముఖ విద్యాలయాల్లో ఒకటిగా నిలుస్తూ, ప్రధానంగా అత్యున్నత ప్రమాణాలతో, అంతర్జాతీయ స్థాయిలో ఇంజనీరింగ్ విద్యను అందించే విద్యావ్యవస్థగా ఏయూ నిలుస్తోందన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి ప్రధానమైన విభాగాల్లో ఇంజనీరింగ్ కార్యాలయం ఒకటన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులకు ఉపయుక్తంగా, నూతనంగా ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతుల కల్పనలో ఇంజనీరింగ్ కార్యాలయం అందిస్తున్న సహాయ సహకారాలు ఎంతో కీలకంగా నిలిచాయన్నారు. కోవిడ్ వంటి విపత్కర సమయాల్లో సైతం ప్రాజెక్టులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయడానికి ఇంజనీర్లు ఎంతో శ్రమించారన్నారంటూ వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య కె..సమత రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, యూనివర్సిటీ ఇంజనీర్స్ కార్యాలయం డీన్ ఆచార్య వజీర్ మహమ్మద్ యూనివర్సిటీ ఇంజినీర్ ఆర్.శంకరరావు, కార్యాలయ సిబ్బంది, ఇంజనీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జియో ఇంజినీరింగ్‌లో విస్తృత ఉద్యోగ అవకాశాలు




**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వ విద్యాలయం జియో ఇంజినీరింగ్ విభాగంలో విద్యాభ్యాసం పూర్తిచేసే ప్రతివిద్యార్థికి మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని ఏయూ వీసీ ఆచార్య పీ.వి.జి.డి.ప్రసారెడ్డి అన్నారు. విభాగంలో నూతనంగా తీర్చిదిద్దిన సమావేశ మందిరం "తేజస్" ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ తరగతిగదిలో నేర్చుకునే విద్యకు కొంత నైపుణ్యాలు జోడిస్తే దానివిలువ మరింత పెరుగుతుందన్నారు. దీనిలో భాగంగా వివిద నైపుణ్య అంశాల్లో సర్టిఫికేట్ కోర్సులు చేయా లని వీసీ విద్యార్థులకు సూచించారు. నేటి తరం విద్యార్థుల నవ్య ఆలోచనలు మెరుగైన అవకాశాలకు మార్గాన్నిచూపుతాయన్నారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలో తల్లిదండ్రులు తమ పిల్లలకు నాణ్యమైన, మెరుగైన విద్యను అందించడానికి అధికప్రాధాన్యత ఇస్తారన్నారు. జియో ఇంజినీరింగ్‌లో రంగంలో నిపుణత, సామర్థ్యాలు కలిగినవారికి అపారమైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమం లో ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జి.శశిభూషణరావు, విభాగాధిపతి ఆచార్య వజీర్ అహ్మద్ పలువురు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రీసెర్చ్ ప్రాజెక్టు రిపోర్టుల విడుదల



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రవిశ్వవిద్యాలయం మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు పరిశోధన ప్రాజెక్టుల రిపోర్టులను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మంగళవారం తన కార్యాలయంలో విడుదల చేశారు. యూజీసీ సహకారంతో మహిళలపై జరిపిన అధ్యయన ప్రాజెక్టుల రిపోర్టులను విడుదలచేసారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు డాక్టర్ పి.ఉష, సిబ్బంది డాక్టర్ టి.సాంబశివ రావు, డాక్టర్ కె.రవి కుమార్, బి.జె కిరణ్ ప్రసాద్, సి.హెచ్ ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ సొసైటికి రూ.102 కోట్ల టర్నోవర్



**ఏయూ న్యూస్, సెప్టెంబర్ :** ఆంధ్రాయూనివర్శిటి స్టాఫ్ కో-ఆపరేటివ్ సొసైటి మహాజనసభ ఏయూ టిఎల్ఎన్ సభా ప్రాంగణంలో ఇటీవల జరిగింది. సోసైటి అధ్యక్షులు ఆచార్య ఎ. పల్లవి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముందుగా సోసైటి ఫౌండర్ పి.సుబ్బారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం సొసైటి అధ్యక్షులు ఆచార్య పల్లవి మాట్లాడుతూ సొసైటిలో ప్రస్తుతం 1200 సభ్యులు ఉన్నారన్నారు. వీరికి పలు సంక్షేమ కార్యక్రమాలు అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. సోసైటి రూ.102 కోట్ల రూపాయలు టర్నోవర్ కలిగి ఉందన్నారు. వీటితోపాటు రూ 59 కోట్ల రూపాయలు డిపాజిట్లు కలిగి ఉందన్నారు. 10 శాతం ఉన్న డివిడెంట్లు 15 శాతం కు పెంచే విధంగా తీర్మాణం జరిగిందన్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్‌కు రూ15 లక్షలకు రుణం ఇంతవరకూ మంజూరు చేయగా రూ 18.లక్షలకు పెంచామ న్నారు. టీచింగ్ స్టాఫ్‌కు రుణాలు రూ 24 లక్షలు ఉండేదని ప్రస్తుతం రూ 29 లక్షలకు పెంచినట్లు తెలిపారు. టైం స్కేల్ ఉద్యోగులకు రూ.2 లక్షలు రుణం ఇంతవరకు సోసైటి అందించేదని ప్రస్తుతం ఈ బుణాలు రూ.3 లక్షలకు పెంచినట్లు తెలిపారు. ఈ ఏడాది 28 ఉద్యోగులకు రూ.1 లక్షరూపాయలు బుణం అందించేందుకు సభలో నిర్ణయించినట్లు తెలిపారు.వీరికి సొసైటి మెంబర్ షిప్ ఉండదన్నారు. గతంలో వడ్డీ రేటు 9.75 ఉండేదని ప్రస్తుతం వడ్డీరేటు తగ్గించామన్నారు. 9.5 శాతంకి బుణాలు మంజరు చేస్తున్నామన్నారు. సొసైటి మెంబర్లు పిల్లలుకు పదవ తరగతి, ఇంటర్ చదివి ప్రతిభ సాదించిన పిల్లలకు 28 మందికి ప్రతిభా పురస్కారాలు అందించారు. మృతి చెందిన మెంబర్లుకు రూ.5 వేలు తక్షణ సహాకారం అందించడం జరుగుతుందన్నారు. ఎంప్లాయిస్ రిలీఫ్ ఫండ్‌ను నూతనంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, రెక్టార్ ఆచార్య కె. సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ సహకారంతో వర్సిటి సభ్యులుకు పలు సంక్షేమ కార్యక్రమాలు అందించడం జరుగు తుందన్నారు. ఆంధ్రాయూనివర్శిటి స్టాఫ్ కో-ఆపరేటివ్ సొసైటి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సోసైటి ఏర్పాటు చేసి 65 ఏళ్ళు అయిందని ఇంతవరకూ మహిళా అధ్యక్షులు లేరని మహిళా అధ్యక్షులు ఎన్నిక కావడం ఇదే ప్రధమంగా తెలిపారు. ఈసందర్భంగా మహాజన సభ సభ్యులు అందరూ అభినందనలు తెలిపారు. కోశాధికారి డాక్టర్ సిద్దయ్య, వైస్ ప్రెసిడెంట్ ఖాధర్‌బాబా, జాయింట్ సెక్రటరీ లక్ష్మణబాబు డైరెక్టర్లు డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మేధావుల సాంగత్యమే సాహిత్యంలో రాటుదేల్చింది



ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇటీవల నిర్వహించిన స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ అందుకున్న ఆచార్య కొలకలూరి ఇనాక్ ఏయూ తెలుగు విభాగం సత్కరించింది. తెలుగు విభాగ సమావేశ మందిరంలో ఇటీవల ఈ మేరకు అభినందన సభ నిర్వహించారు. ఈ సభకు తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ హాజరై సత్కారాన్ని అందుకున్నారు. ఆత్మీయ అతిథులుగా ఆచార్య జి.యోహాన్‌బాబుగా హాజరయ్యారు. తెలుగు విభాగ ఆచార్యులు, పరిశోధక

## అభినందన సభలో ఆచార్య కొలకలూరి ఇనాక్

### ఏయూ గౌరవ డాక్టరేట్ ప్రధానం నేపథ్యంలో ఘనంగా సత్కరించిన ఏయూ తెలుగు విభాగం

విద్యార్థులు, పీజీ విద్యార్థులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. అనంతరం ఆచార్య ఇనాక్ మాట్లాడుతూ తెలుగుశాఖలో అద్భుత పాండిత్యం గల మేధావుల సాంగత్యంలో తానను సాహిత్య రచనలో రాటుదేల్చిందన్నారు. కన్నీళ్ళమయమైన సమాజ పోకడను నిశితంగా పరిశీలించి ఎత్తుపల్లాలను బేరీజు వేసుకొని సాహిత్యం ద్వారా సమాజానికి అందించినట్లు తెలిపారు. మౌలిక విలువలతో కూడిన సాహిత్యం పదికాలాలపాటు నిలుస్తుందన్నారు. తాను ఇప్పటి వరకు 104 గ్రంథాలు రచించానని వాటిలో మౌలిక అంశాలు సార్వకాలీక సార్వజనీనమై నిలిచాయన్నారు. మనం ఎంత ఎదిగినా మాతృసంస్థ లో పనిచేసే గురువులను గౌరవించాలన్నారు. సాహిత్యానికి సమాజానికి విడదీయరాని అవినాభావ సంబంధం ఉందన్నారు. సాహిత్యానికి ముడి సరుకు సమాజమేనన్నారు. సాహిత్యం ద్వారా సమాజాన్ని మార్చే శక్తి రచనలకు ఉందని, సామాజిక చైతన్యానికి పునాది సాహిత్యమేనని, సమాజంలోని ఆచార సంప్రదాయాలలో మంచి చెడును



తెలియజేయాల్సిన బాధ్యత కవులు రచయితలపై ఉందని అన్నారు. మనిషిని బానిసత్వం వైపు కాక చైతన్యపూరిత భావజాలం వైపు నడపవలసిన గురుతర బాధ్యత సాహిత్యకారులపై ఉందన్నారు. సమాజ మార్పుకు సాహితీకారులు పూనుకుంటే ఆ సమాజం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్నారు. సమాజం సక్రమమైన మార్గంలో పయనించాలంటే అది సాహితీకారుల చేతుల్లో ఉందని కందుకూరి లాంటి వారు దానిని చేసి చూపించారని, సాహిత్యం ద్వారా సమాజం విముక్తికారకం అవుతుందన్నారు. తనకు ఎన్ని అవార్డులు వచ్చినా మాతృ సంస్థ అయిన ఆంధ్ర విశ్వకళాపరిషత్ నుండి గౌరవ డాక్టరేట్ అందుకోవడం మధురానుభూతి కలిగించిందన్నారు. దానికి అనుసంధానంగా ఏయూ తెలుగు విభాగం సన్మానం చేయటం నా పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఆచార్యులు డాక్టర్ అయ్యగారి సీతారత్నం, డాక్టర్ బూసి వెంకటస్వామి, డాక్టర్ కట్టెపోగు రత్నశేఖర్ , డాక్టర్ పెండ్యాల లావణ్య, డాక్టర్ ఆతుకూరి వెంకటేశ్వర్లు(యోగి), ఆచార్య గంగిశెట్టి పద్దయ్య, ఆచార్య ఉయ్యూరి భాస్కరరావు, డాక్టర్ యస్ పుల్లారావు, పరిశోధక విద్యార్థులు, పీజీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపకులకు సహనమే అతిపెద్ద ఆయుధం

ఏయూ న్యూస్, సెప్టెంబర్ : యువతను తీర్చిదిద్దడం లో అధ్యాపకులకు సహనమే అతిపెద్ద ఆయుధంగా నిలుస్తుందని ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత అన్నారు. ఇటీవల ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రం నిర్వహిస్తున్న పర్యావరణ శాస్త్రంపై పునశ్చరణ తరగతులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య సమత మాట్లాడుతూ ఇక్కడ నేర్చుకున్న నూతన జ్ఞానాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. సృజనాత్మకత, సహనం, కమ్యూనికేషన్ స్కిల్స్, సమయపాలన, కాలానుగుణంగా మార్పులను ఆకలింపు చేసుకోవడం వంటివి అలవాటు చేసుకోవాలన్నారు. పర్యావరణ మార్పులు పెను సవాళ్లను విసురుతున్నాయన్నారు. ఊహించని విధంగా వరదలు రావడం, ప్రత్యామ్నాయ ఇంధనాలను అణ్వేషించడం ఎంతో అవసం˘మన్నారు. వాయు కాలుష్యం కారణంగా లక్షలాది మంది ప్రతీ సంవత్సరం మృత్యువాత పడటం జరుగుతోంద న్నారు. అనేక పర్యావరణ సంబంధిత సమస్యలకు పరిష్కారాలను

## ఏయూలో ప్రారంభమైన ఐడీఆర్‌సీ తరగతులు




చూపే దిశగా ఆచార్యులు కృషి చేయాలన్నారు. ఏయూ హెచ్ఆర్‌డిసి కేంద్రం సంచాలకులు ఆచార్య టి.వెంకటకృష్ణ మాట్లాడుతూ విభిన్న జీవులతో సమన్వయం చేసుకుంటూ సాగడం మానవ జీవన విధాన మన్నారు. వైవిధ్య అంశాలు, శాస్త్రాల సమ్మేళనంగా పర్యావరణ శాస్త్రం నిలుస్తుందన్నారు. సహజ వనరుల సంరక్షణ, జీవ వైవిధ్య పరిరరక్షణ, పర్యావరణ మార్పులపై అవగాహన, విపత్తులు, వ్యర్థాల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలన్నారు. సదస్సు కన్వీనర్ ఆచార్య ఉదయ భాస్కరరెడ్డి, ఆచార్య ఎన్.ఏ.డి పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య వజీర్ మహ్మద్‌కు సత్కారం



ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్ర విశ్వవిద్యాలయం జియో ఇంజినీరింగ్ విభాగాధిపతి ఆచార్య వజీర్ మహ్మద్ విభాగ ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. ఇటీవల జరిగిన ఏయూ స్నాతకోత్సవంలో బెస్ట్ రీసెర్చర్ అవార్డును గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని విభాగ ఆచార్యులు, పరిశోధకులు, సిబ్బంది ఆయన్ను సత్కరించారు. విభాగానికి ఆయన అందిస్తున్న సేవలు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉపయుక్తంగా పుస్తక రచనలు చేయాలి




ఏయూ న్యూస్, సెప్టెంబర్ : విద్యార్థులకు ఉపయుక్తంగా అధ్యాపకులు పుస్తక రచన జరపాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఇటీవల తన కార్యాలయంలో విద్య విభాగాధిపతి ఆచార్య టి.షారోన్‌రాజు రచించిన 'ఫిలసాఫికల్ పర్‌స్పెక్టివ్స్ ఆన్ టీచర్ ఎడ్యుకేషన్' పుస్తకాన్ని వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్ తరం విద్యార్థులకు ఉపయుక్తంగా నేటి ఉపాధ్యాయులు అనేక పాఠ్యాంశాల్లో పుస్తక రచన చేయాలన్నారు. ఈ దిశగా పుస్తక రచన చేసిన షారోన్ రాజును అభినందించారు. ఉపాధ్యాయ వృత్తి, భారత దేశంలో ఉపాధ్యాయ వృత్తి విస్తృతి, 21వ శతాబ్ధంలో ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆవశ్యకత, డిజిటల్ కాలంలో బోధన, ఎస్‌సిటిఈ విధానాలు, విలువలతో కూడిన విద్య వ్యవస్థ, విద్యలో ఐసిటి వినియోగం తదితర అంశాలను రచయిత ఈ పస్తకంలో విపులంగా వివరించా రన్నారు. పరిశోధకలకు ఈ పుస్తకం ఒక చక్కని మార్గదర్శింగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసరింహా రావు, ఆచార్య రాంజీ తదితరులు పాల్గొన్నారు.

# ఏయూ అభివృద్ధి స్ఫూర్తిదాయకం



ఏయూ న్యూస్, సెప్టెంబర్ : ఆంధ్రవిశ్వవిద్యాలయం అభివృద్ధి చెందుతున్న విధానం సంతోషాన్నిస్తోందని అమెరికాలోని యాపిల్ సంస్థ సీనియర్ మేనేజర్ కె.వెంకట రెడ్డి అన్నారు. బుధవారం ఆయన ఏయూను సందర్శించి, వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, నూతన ప్రాజెక్టులను వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి వివరించారు. యువతను ఆవిష్కర్తలుగా మలిచే విధంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆ హబ్ స్టార్టప్,ఇంక్యుబేషన్ సెంటర్ పనితీరు ప్రగతిని వీసీ వివరించారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422